# సాంఘీక శాస్త్రం నమూనా ప్రశ్న పత్రం – I

## పేపర్ – I

## పార్ట్ ఎ & బి

**X class**

సమయం: **2:45** గం॥లు గరిష్ఠ మార్కులు: 40

**సాధారణ సూచనలు:**

(**I**) ఈ ప్రశ్నాపత్రంలో మూడు **(i, ii, & iii)** సెక్షన్‌లున్నాయి.

(**II**) అన్నీ ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.

(**III**) సెక్షన్ **–iii** లో అంతర్గత వెసలుబాటు కలదు.

(**IV**) మీ కివ్వబడిన 2.45 ని॥ సమయంలో 15ని॥ సమయం ప్రశ్నపత్రం చదివి అవగాహన చేసుకోవడానికి కెటాయించబడింది.

### పార్ట్ – A (Max. Marks: 35)

విభాగం – **I** **7 × 1 = 7**

**సూచనలు:**

(**I**) అన్నీ ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.

(**II**) ప్రతి ప్రశ్నకు 1 మార్కు

(**III**) సమాధానము 1 లేదా 2 వాక్యాలలో వ్రాయుము

1 వివిధ రాష్ట్రాలలో తూర్పు తీర రేఖకు గల వివిధ పేర్లను తెలపండి.

2. క్లైమోగ్రాఫ్ ఏం తెలియచేస్తుంది.

3. అంతర్గత వలస మరియు అంతర్జాతీయ వలస మధ్యగల తేడాలు వ్రాయుము

4. మానవాభివృద్ధి సూచికలో స్థానం ఇవ్వటానికి UNDP పరిగణలోనికి తీసుకునే ఏవేని అంశాలను పేర్కొనుము

5. జీవనదులు మరియు ద్వీపకల్పనదుల మధ్యగల తేడాలు వ్రాయుము

6. ఉత్పత్తి నిర్వహణ ఎలా జరుగుతుంది.

7. జనసాంద్రత ఏ దేనిని తెలియచేస్తుంది.

www.sakshieducation.com

www.sakshieducation.com

విభాగం – II **6 × 2 = 12**


సూచనలు:

(I) అన్నీ ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.

(II) ప్రతి ప్రశ్నకు 2 మార్కు

(III) సమాధానము 4 లేదా 5 వాక్యాలలో వ్రాయుము

8 క్రింది గ్రాఫ్‌ను పట్టిక రూపంలోకి మార్చుము




9. మన రాష్ట్రంలోని ప్రజల జీవితంపై ప్రపంచీకరణ ప్రభావాన్ని వివరించండి.

10. దేశంలో అనేక ప్రాంతాలలో మగ పిల్లల చదువుతో పోలిస్తే ఆడపిల్లల చదువుకు తక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు తల్లిదండ్రులు. ఆడపిల్లలు బడి మధ్యలో మాని వేయకుండా ఉండాలంటే తీసుకోవలసిన చర్యలు సూచించుము.

11. తెలంగాణ అవుట్‌లైన్ పటము గీచి దానిలో హైద్రాబాద్‌ను గుర్తించుము

12. ఆహారభద్రతను కల్పించుటలో ప్రజాపంపిణీ వ్యవస్థ ఎలా ఉపయోగపడుతుందో తెలుపుము

13. సేంద్రీయ వ్యవసాయ అవసరాన్ని, దాని సామర్థ్యాన్ని అనేక రాష్ట్రాలు గుర్తించాయి. సేంద్రియ వ్యవసాయ ప్రాముఖ్యతను వివరించుము.

విభాగం – III **4 × 4 = 16**

సూచనలు:

(I) అన్నీ ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.

(II) ప్రతి ప్రశ్నకు 4 మార్కు

(III) సమాధానము 8 లేదా 10 వాక్యాలలో వ్రాయుము

(IV) ప్రతి ప్రశ్నకు అంతర్గత వెసలు బాటు కలదు. ఏదేని ఒక దానిని ఎన్నుకొని సమాధానము వ్రాయుము.

14. దక్కన్ పీఠభూమితో పోల్చినపుడు గంగా సింధుమైదానం ఎక్కువ జనసాంద్రతను కలిగి ఉంది. కారణాలను వివరించుము.

లేదా

అంతర్భూజలం అందరికీ చెందిన 'ప్రజాఆస్తి' అని నీవు ఎలా చెప్పగలవు?

www.sakshieducation.com

www.sakshieducation.com

15. క్రింద ఇవ్వబడిన పేరాగ్రాఫ్‌ను చదవి అర్థం చేసుకొని వ్యాఖ్యానించండి.

అవ్యవస్థీకృత రంగంలో చిన్న చిన్న సంస్థలు అక్కడక్కడా ఉంటాయి. ఇవి సాధారణంగా ప్రభుత్వ నియంత్రణలో ఉండవు. నియమ, నిబంధనలు ఉంటాయి కానీ వీటిని అనుసరించరు, అనుసరించేలా చేసేవాళ్లు ఉండరు. ఉద్యోగులకు జీతం తక్కువ, భద్రత కూడా ఉండదు.

లేదా

ఉత్పత్తి అయిన ధాన్యం ప్రజలందరికీ అందుబాటులో ఉండాలి. మార్కెట్‌లో కొనడం ద్వారా కాని, చౌక ధరల దుకాణం నుండిగానిచ మధ్యాహ్న భోజనం వంటి పథకాల ద్వారా గాని ఆహారం అందుబాటులోకి రావాలి. అధిక శాతం ప్రజలు వారికి కావల్సిన దానికంటే తక్కువ కాలరీలు తీసుకొంటున్నారు. ఇది పేదవారిలో చాలా ఎక్కువ.

16. క్రింది పట్టికను విశ్లేషించి ఖనిజాల వెలికితీతలో పెరుగుదలకు సంబంధించి ఒకే పేరాగ్రాఫ్ వ్రాయుము.

భారతదేశంలో కొన్ని కీలక ఖనిజాలు తవ్వకం వేల టన్నులలో

| ఖనిజం | 1997– 98 | 2010 |
|---|---|---|
| బాక్సైట్ | 6108 | 18000 |
| బొగ్గు | 2,97,000 | 5,37,000 |
| ఇనుప ఖనిజం | 75,723 | 2,60,000 |
| క్రోమియం | 1,515 | 3,800 |

క్రింది పట్టికను పరిశీలించి స్థూల దేశీయోత్పత్తి గురించి వ్రాయుము.

స్థూల దేశీయోత్పత్తిలో వివిధ రంగాల వాటా.

| సంవత్సరం | వ్యవసాయం | పరిశ్రమలు | సేవల రంగం |
|---|---|---|---|
| 2007–08 | 19% | 25% | 56% |
| 2008–09 | 18% | 26% | 56% |
| 2009–10 | 17% | 26% | 57% |
| 2010–11 | 17% | 25% | 58% |
| 2011–12 | 16% | 25% | 59% |

17. క్రింది ఇవ్వబడిన ప్రాంతాలను భారతదేశ పటంలో గుర్తించండి

ఎ. 1. నర్మదానది 2. రసాయనిక ఎరువులకు నిషేధించిన రాష్ట్రం

3. $K_2$ శిఖరం 4. ఇటానగర్

(లేదా)

బి. 1. గాంధీనగర్ 2. చోటా నాగపూర్ పీఠభూమి

3. అతి చిన్న రాష్ట్రం 4. బ్రహ్మపుత్రానది

www.sakshieducation.com

www.sakshieducation.com

# పార్ట్ – B

సమయం: 30 ని మార్కులు: 05

సూచనలు:

(I) అన్నీ ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.

(II) ప్రతి ప్రశ్నకు 1/2 మార్కు

(III) ప్రతి ప్రశ్నకు నాలు **(A, B, C & D)** సమాధానాలు ఇవ్వబడినాయి సరియైన సమాధానాన్ని ఎన్నుకొని బ్రాకెట్లలో వ్రాయుము

1. ఈ రాష్ట్రంలో సూర్యుడు చివరగా ఉదయిస్తాడు ( )

   1. అరుణాచల్ ప్రదేశ్ 2. అసోం 3. గుజరాత్ 4. త్రిపుర

2. 'రబీ' కాలపు ప్రధాన పంట ( )

   1. వరి 2. గోధుమ 3. జొన్న 4. పత్తి

3. మహిళల పట్ల వివక్షతను తగ్గించడానికి ఉపయోగపడేది ( )

   1. తక్కువ లింగ నిష్పత్తి 2. తలసరి ఆదాయం 3. అక్ష రాస్యత 4.జనసాంద్రత

4. 'చిప్కో' ఉద్యమ ప్రధాన లక్ష్యం ( )

   1. వన సంరక్షణ 2. నేల సంరక్షణ 3. నదుల సంరక్షణ 4.వ్యవసాయాభివృద్ధి

5. కనీస మద్దతు ధరలను వీరి కొరకు ప్రభుత్వం ప్రకటిస్తుంది. ( )

   1. వ్యవసాయదారులకు 2. రేషన్ దుకాణాలకు 3. హోల్‌సేల్ వర్తకులకు 4. చిల్లర వర్తకులకు

6. క్రింది వాటిలో సేవా రంగంలో లేని అంశం ( )

   1. బ్యాంకింగ్ 2. హోటళ్ళు 3. గనులు 4. రవాణా

7. అవ్యవస్థీకృత రంగంలోని సమస్య ( )

   1. భవిష్యనిధి ఉండడం 2. జీతంలో కూడిన సెలవు ఉండడం
   3. భద్రత లేకపోడం 4. క్రమబద్ధమైన పనిగంటలు ఉండడం

8. కోటి జనాభాకు మించి ఉన్న నగరాలు ( )

   1. పట్టణాలు 2. క్లాస్ I– నగరాలు
   3. మెట్రోపాలిటన్ 4. మహానగరాలు

9. భారతదేశ బహుళజాతి కంపెనీకి ఉదాహరణ ( )

   1. ఫిలిప్స్ 2. సామ్‌సంగ్ 3. రాన్‌బాక్సీ 4. నోకియా

10. ఉదగమండలం ఈ పర్వతాలలో కలదు. ( )

   1. హిమాలయాలు 2. నీలగిరి 3. వింధ్య 4. ఆరావళి

www.sakshieducation.com